

ఒక ప్రక్కన బ్రిటిష్ పతాకం, మరొక ప్రక్కన ఈజిప్షియన్ పతాకం పుండగా మధ్యన నిలుచున్న సూడాన్ సివిల్ సెక్రటరీ సర్ చేమ్స్ రాబర్ట్‌సన్ సూడానీస్ అడమిరో రాబాబిష్ సైనిక వందనం స్వీకరిస్తున్న దృశ్యం

స్వరాజ్యం సాధించుకున్న సూడాన్ చరిత్ర

సూడాన్ పరిపాలనను బ్రిటన్, ఈజిప్టులు సమష్టిగా నిర్వహించాలని విధిస్తున్న 1899 నాటి కండోమినియం ఒడంబడికను నహాస్ పాషా వ్యతిరేకించి స్వాతంత్ర్యం ఇప్పటికి 15 మాసాల క్రిందట తెలుగులోనికి వచ్చింది

సూడాన్‌పై తనకు సర్వాధిపత్యం కావాలని 1946 లో ఈజిప్టు కోరినప్పటి నుంచి ఈ ఒడంబడికకు, 1936 వ సంవత్సరపు ఆంగ్లో-ఈజిప్షియన్ సంధికి సంబంధించి కొనసాగుతూ వచ్చిన సంప్రతింపులు నహాస్ ఆకస్మికంగా నిలిపివేసి ఫరూక్‌ను సూడాన్‌కు రాజుగా ప్రకటించాడు.

ఈజిప్టు 1882 వరకు 60 ఏళ్ళపాటు సూడాన్‌ను పరిపాలించిందనీ, అంతట మహదీ, మహమ్మద్ అహమ్మద్, అబ్దుల్లా ఓరుగుబాటు జరిపి సూడాన్‌ను ఆక్రమించుకొని 1898 లో ఆమ్‌దర్‌మాన్ యుద్ధంలో లార్డ్ కిచెనర్ సేనలు వారిని ఓడించేవరకు పాలించారనీ, కనుక సూడాన్ పూర్తిగా ఈజిప్షియన్ భూభాగమేనని ఈజిప్టు వాదించింది.

ఈ కండోమినియం ఒడంబడికను, ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిని నహాస్ పాషా రద్దు చేసినప్పటినుంచి, సూయజ్ కాలువ ప్రాంతంలో నిలువబడివున్న బ్రిటిష్ సేనలపై కొన్ని వేల తరబడి దాడులు జరపబడ్డాయి. పిమ్మట 1952 అక్టోబరు 26 వ తేదీన కైరో నగరంలో భయంకరమైన కల్లోలాలు ప్రజ్వలించడంతో నహాస్ ప్రభుత్వం భర్తరఫ్ చేయబడింది. కాగా, తరవాత వచ్చిన ఈజిప్షియన్ ప్రభుత్వాలతో ఒక ఒడంబడికకు రావడానికి క్రిందటి జూలై వరకు బ్రిటన్ చేసిన ప్రయత్నాలన్నీ కూడా విఫలమైనాయి.

ఆ వేళలో పాశ్చాత్య ప్రపంచానికి అంతవరకు పూర్తిగా "అపరిచితుడైన" జనరల్ నజీబ్ జయప్రదంగా ఆకస్మిక సైనిక విప్లవం జరిపి, కొన్ని గంటలలో ఫరూక్ రాజుచేత రాజ్యపరిత్యాగం, దేశ పరిత్యాగం కూడా చేయించాడు.

పిమ్మట జనరల్ నజీబ్ బ్రిటన్‌తో సంభాషణలు పునఃప్రారంభించాడు. తనతో సంప్రతింపులకై కైరోకు రావలసిందిగా సూడానీస్ ప్రతినిధులను ఆహ్వానించాడు సూడాన్‌లో పరిస్థితిని న్యాయంగా పరిశీలించి నివేదించడానికి తన ముఖ్య సలహాదారును నియోగించాడు.

సూడాన్ ఈజిప్టు సరిహద్దునుంచి దక్షిణంగా ఉగాండా వరకు 1650 మైళ్ళ దూరం విస్తరించి వున్నది దీనికి తూర్పున ఎర్రసముద్రం, పడమట మధ్య ఆఫ్రికా ఎల్లలు. ఈ దేశంలో ప్రతి విస్తారంగా పండుతుంది, 1949 నాటి అంచనాల ప్రకారం దీని జనాభా 90,79,800. వీరిలో ఆరు ఉత్తరాది జిల్లాలలోను నివసించేవారు దాదాపు అందరు కూడా ముస్లిములే.

ప్రధాన సంఘటనలు

సూడాన్‌పై 60 ఏళ్ళుగా కొనసాగుతున్న ఈజిప్టు పరిపాలనకు 1882 లో అక్కడ మెహదీ, ఖలీఫాలు జరిపిన తిరుగుబాటుతో అంతరాయం కలిగింది, వీరు ఉభయులు కలసి 1883 నుంచి 13 సంవత్సరాలపాటు సూడాన్‌లో నిరంకుశత్వం చలాయించారు.

1883 అనంతరం సూడాన్‌లో జరిగిన ప్రధాన సంఘటనలు ఇవి:

1896—ఈజిప్ట్ కోల్పోయిన రాష్ట్రాలను తిరిగి సంపాదించడానికి ఒక ఆంగ్లో-ఈజిప్షియన్ సైన్యం సైనిక చర్యలను ప్రారంభించింది

1898-ఖలీఫా, మెహదీలఓటమి. 1899 నవంబర్‌లో ఖలీఫా చంపబడ్డాడు.

1899-జనవరి 19 వ తేదీని బ్రిటన్, ఈజిప్టులు కలిసి కైరోలో కండోమినియం ఒడంబడికపై సంతకాలు చేశాయి.

1924-సూడాన్‌కు గవర్నర్-జనరల్‌గాను, అచ్చటి ఈజిప్షియన్ సైన్యానికి సర్వసేనానిగాను పనిచేస్తున్న సర్ ఎ. లీ స్టాక్ కైరోలో హత్యచేయబడ్డాడు.

ఈజిప్షియన్ సేనలు, సూడాన్‌లో పని చేస్తున్న చాలామంది ఈజిప్షియన్ ఉద్యోగులు ఈజిప్టుకు ఉపసంహరించుకోబడ్డారు

1936-20 ఏళ్ళ పాటు అమలులో వుండగల ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిపై సంతకాలు జరిగాయి సూడాన్ పరిపాలనకై జరిగిన సర్వాలు కొద్దిపాటి చిన్న మార్పులతో ఈ సంధిలో ధ్రువపరచబడింది.

1946—సూడాన్‌పై తన సర్వాధిపత్యం గుర్తించబడడానికి అయిదు సంవత్సరాల క్రిందట 1936 నాటి సంధి సవరించబడాలని ఈజిప్టు బ్రిటన్‌ను కోరింది. ఇట్టి చర్యవల్ల సూడానీస్ ప్రజల ఆమోదం పొందకుండానే వారి ప్రతిపత్తిలో మార్పు తీసుకువచ్చినట్టు కాగలదనే కారణంతో బ్రిటన్ ఇందుకు నిరాకరించింది పిమ్మట గవర్నర్ సూడాన్ పరిపాలనా సమస్యలను గురించి చర్చించడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశాడు ఇది పరిపాలనా వ్యవహారాలలో సూడానీస్ ప్రజలకు అధికంగా పాల్గొనడానికి అవకాశం కల్పించడానికి వీలుగా కండోమినియం ఒడంబడిక సవరించబడాలని సిఫారసు చేసింది

1947—సూడాన్ గవర్నర్, బ్రిటిష్ ప్రభుత్వంవారు కూడా ఈ సిఫారసులను ఆమోదించారు. ఈజిప్టు సూచించిన మరికొన్ని సవరణలు కూడా ఒడంబడికలో పొందుపరచబడ్డాయి

1948—ఈ సవరణలకు సంబంధించి ఈజిప్టు చేసుకొన్న ఒడంబడికను ఈజిప్షియన్ పార్లమెంటు రద్దుచేసింది, దీనిని లక్ష్యపెట్టకుండా కాన్సూంలో కొత్త అర్డినెన్సు ప్రకటించబడింది. ఇందులు ఈజిప్టు ఆక్షేపణ తెలియజేసింది

ఈ అర్డినెన్సు ఫలితంగా సూడాన్‌లో ఒక లెజిస్లేటివ్ అసెంబ్లీ, ఒక ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ ఏక కాలమందే స్థాపించబడ్డాయి 1950 నాటికి ఈ రెండు సభల లోను కూడా సూడానీస్ ప్రతినిధులు మెజారిటీ సంపాదించుకున్నారు.

మతవర్గాలు

సూడాన్‌ను ఉత్తర, దక్షిణ సూడాన్‌లుగా విభజించవచ్చు ఉత్తరాది రాష్ట్రాల జనాభా దాదాపు 6 లక్షలు వీరందరు ముస్లిములు దక్షిణాది రాష్ట్రాల జనాభా సుమారు 22 లక్షలు వీరిలో ఆదివాసులు, క్రైస్తవులు వున్నారు రాజకీయాలలో పాల్గొనే నాయకులు ఉత్తరాది రాష్ట్రాలకే చాలావరకు పరిమితమై వున్నారు.

ఈ ఉత్తరాది రాష్ట్రాలలోనైనా దాదాపు ఒకలక్షమంది మాత్రమే చదువు కొన్నవారు కలరు.

సూడాన్ ముస్లిములలో ఖాట్మియా, అన్సార్ అని రెండు ప్రధాన మత సంప్రదాయాలు కలవు ఖాట్మియాలు సంప్రదాయాలను అనుసరిస్తారు ఈ వర్గ 19 వ శతాబ్దారంభంలో జనాబు దేరింది దీని నాయకుడు సయ్యద్ సర్ అలీ మిర్గాని ఈయన వంశీయులు 1881-98 సంవత్సరాల మధ్య పరిపాలనను నిర్వహించిన మెహదీని ప్రతిఘటించారు.

అన్సార్‌లు మహమ్మద్ ప్రవక్త చెప్పిన సత్యధర్మ యుగాన్ని, సుప్రసిద్ధాన్ని తమ నాయకుడు మెహదీ సాధించ గలడని విశ్వసిస్తారు

ఉంగోలాకు చెందిన మహమ్మద్ అహమ్మద్ 1881 లో తానే మెహదీనని ప్రకటించుకొన్నాడు. ఈయనే దేవదూత అని అన్సార్‌లు నమ్ముతారు. ఈ తెగవారు సనాతనులు కారని తక్కిన ముస్లిములు పరిగణిస్తారు. అన్సార్‌లకు కోర్టులు, పోలీసు, రాష్ట్రాలలో అమిత ప్రాబల్యం కలదు

మెహదీ కుమారుడు సయ్యద్ సర్ అబ్దుల్ రహ్మాన్ ఎల్ మెహదీ ఇప్పుడు వీరికి నాయకుడు.

ఈ రెండు తెగలవారు కూడా సూడాన్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరుతున్నారు ఖాట్మియా తెగవారి పార్టీయే ఉమ్మాపార్టీ

రాజకీయ పక్షాలు

ఉమ్మాపార్టీ (ప్రజాపక్షం) దీని అధ్యక్షుడు సయ్యద్ సదిక్ ఎల్ మెహదీ, వెంటనే స్వాతంత్ర్యాన్ని సాధించి, సూడాన్ రాష్ట్రంగా వుండాలా, రిపబ్లిక్‌గా వుండాలా అనే విషయమై నిర్ణయించడానికి ప్లెబిసైట్‌ను జరిపించడం దీని లక్ష్యం

సూడాన్ పార్టీ ఇది 1952 సంవత్సరారంభంలో స్థాపించబడింది. కామన్ వెల్త్‌లో సభ్యత్వం వుండే రిపబ్లిక్‌గా సూడాన్‌ను రూపొందించడం దీని లక్ష్యం

సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ సూడాన్‌ను సర్వ స్వతంత్రమైన సోషలిస్టు రిపబ్లిక్‌గా స్థాపించడం దీని లక్ష్యం

అహ్రార్ పార్టీ సూడాన్‌కు నిర్నిబంధమైన సర్వ స్వాతంత్ర్యాన్ని సాధించడం లక్ష్యంగా ఇది పనిచేస్తుంది

"నేషనల్ ఫ్రంట్" వర్గం

అసిస్టెంట్ సెక్రటరీ ఈజిప్టు సర్వాధిపత్యం క్రింద సూడాన్‌కు స్వపరిపాలన వుండాలని ఇది కోరుతున్నది.

ఎల్ గాలా ఎల్ వతానియా కోరితే పేరు పడిపోవడానికి [illegible] ఈజిప్టు రాజు ఆధిపత్యం క్రింద సూడాన్‌కు అధినివేశ ప్రభుత్వం వుండాలని కోరుతున్నది

[illegible] ఇండిపెండెంట్, ఇండిపెండెంట్ అనే పిన్న గిన్న రాజకీయ పక్షాలు సూడాన్‌కు పూర్ణ పరిపూర్ణ స్వాతంత్ర్యంతో సంబంధం వుండాలని కోరుతున్నవి.

కాబాబిష్ సైనిక పటాలం ముందు సొంత పరాకంతో, భేరీ వాద్యాలతో వెళ్ళుతున్నవారు

రాసి తెలుగు "సినీ ఎక్సుప్రెస్" 15-2-53 నుండి వెలువడింది
½ డిమ్మీ సైజు 8 పేజీలు 0-12-0
వెంటనే మీ బదులు నమోదు చేసుకోండి
"రాజీ" 33, నల్లన్నెమెదరి వీధి,
రాయపేట మద్రాసు-14

ప్రపంచ వశీకరణం

మీకు అన్నిపనులలోను విజయం సమకూర్చగల మహాద్భుతరహస్యాలను సూచించే ఉద్గ్రంథం 150 పేజీలు వెల రు 2-0-0
భార్య భర్త (దాంపత్య విజ్ఞానశాస్త్రం) 1-0-0
ఉషానందిని నవల 1-0-0
భోజరాజీ నవల 1-0-0
గబుగురు దొంగలు 0-8-0
1953, 54, 55 లలో మీ జీవితఫలాలు 0-8-0
అన్ని ఆర్డరిస్తే పోస్టేజి ఉచితం
కిశోర్ పబ్లికేషన్స్ (ఎ),
5/1, లియొనార్డ్ స్ట్రీట్,
రాయపేట—మద్రాసు-14

ఎక్కువ చౌకగా అధికాహారము పండించండి.



జాన్‌సన్ ఇంగ్లీషుతయారు
3" బోర్టబుల్ పంపింగ్ సెట్టు
(నాలుగు స్ట్రోక్ ఇంజన్‌తో)
ఒక గాలన్ కెరోసిన్‌తో 4 నుండి 7½ గంటలు పనిచేసి, గంటకు 12,000 గాలన్ల నీరు తోడి పోస్తుంది. బరువు 125 పౌనులు మాత్రమే స్టాకునుండి దొరకును.
ఇండియాకు సోల్ ఏజంట్లు.
DR. K. PATEL & SONS.,
249, Hornby Road, Fort, Bombay-1.
and Narasimha Raja Road, Bangalore City.

ఈస్టరన్ రైల్వే టెండర్లు

1-4-53 నుండి ఒక సంవత్సరము దిగువ కంట్రాక్టులకు నిర్ణీత ఫారములో అనుభవముగల కంట్రాక్టర్లనుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి

1. చక్రధర్ పూర్ డివిజ్నుమీద డంగోపోసి పెడ్డువద్ద మినహా, ఈస్టరన్ రైల్వే జాలూకు ఖరగ్‌పూర్, చక్రధర్ పూర్, అద్రా, బిలాస్‌పూర్, వాల్తేరులలోని ఆయా పవర్ సూపరింటెండెంట్లకు, సైన్‌పూరు పవర్ అసిస్టెంటు సూపరింటెండెంటుకును నాగపూర్ వర్క్‌షాపులనుండి బూడిదకొనుటకు అసిస్టెంటు వర్క్సు మేనేజరు ఈస్టరన్ రైల్వే వర్క్‌షాప్సు, మోతిబాగ్, నాగపూరుకును 4-3-53 మ. 2½30 గం లకు మించకుండా చేరునట్లు పంపవలెను అవి అప్పుడే బహిరంగముగా తెరవబడును.

2. పెడ్డువద్ద కొన్ని కంట్రాక్టులకు, నజ్ పెడ్డవద్ద, పంపు స్టేషన్ల వద్ద, ట్రాఫిక్ యార్డులవద్ద చేయవలసిన పనులుగూడ చేరియున్నవని టెండరుదార్లు గమనించవలెను.

టెండర్లు పంపవలసిన ఆయా పవర్ సూపరింటెండెంట్లకు ఒక్కొక్క కంట్రాక్టు నెట్టుకు ఒక రూపాయ చెల్లించి (వాపసు చేయబడదు) టెండరు దరఖాస్తు ఫారముతో సహా వివరములగల టెండరు పత్రములు పొందవచ్చును

చీఫ్ మెకానికల్ యింజనీర్.

చిన్నకథ

ఎవరు దొంగలు?

రచన
ఎ. యస్. ప్రసాదరావు

ముసలయ్యగారి తోటలో కొబ్బరికాయలు కోసేసారన్న సంగతి తెల్లవారేసరికి వూరంతా పాకింది పొక్కక పోవడానికి వున్న సూరెంతనీ! యింతాచేస్తే ఆయిదువందల గడప ఇంకెవరి తోటలోని పోయినా యింత గొడవ జరిగేది కాదేమో! సాధారణంగా మునసబు రామరాజుగారి తోటలో దొంగతనం జరిగిందనగానే దొంగతనం అంతా తమ మీదే కట్టబడినట్టు ఒక్కసారి భుజాలు తడిమి చూసుకొన్నారు. పూరి వాళ్ళంతా

మునసబుగారి యిల్లంటే రోడ్డుపైకి కనపడే ఆ పెంకుటిభవంతే. ఎత్తయిన వీధి గుమ్మం గుమ్మానికి రెండు వైపులా నున్నగా గచ్చుచేసిన అరుగులు. ఎప్పుడూ యెవరో ఒకరు ఆ అరుగులకి పని తగిలిస్తూనే వుంటారు. గుమ్మం ముందు కొబ్బరి ఆకుల పందిర ఒకటి అన్ని కాలాల్లోనూ వుంటుంది. దానికి ముందు కొంచెం దూరంలో "మేమూ ఒకప్పుడు వెలిగించినవాళ్ళమే" అంటున్నట్లు మునసబుగారి జ్ఞాతుల యొక్క జీర్ణావశేషమైన మొండిగోడలు తలలు వాల్చి దొంగ చూపులు చూస్తూంటాయి. వీటన్నిటికి యెదురుగా కొంచెం దూరంలో, మూడు మైళ్ళ ఎగువనున్న టవున్ నుంచి బయలుదేరి మూడు మైళ్ళ దిగువలోగల సముద్రం వార పల్లెలకు పోతూంటుంది—ఒక కంకరరోడ్డు, మునసబుగా రింటికి దక్షిణం వైపున నల్ల చెరువు. ప్రాగదానికి, వాడదానికికూడ పూరి వాళ్ళందరికి ఆ చెరువు నీళ్ళే చెరువుకు యివతలి గట్టున 'కటారాళ్ళ' పాక. ఆదో ప్రతికి చెడ్డ రాచకుటుంబం. ఇంటికి వుత్తరం వైపున రాజుగారి మూడెకరాల కొబ్బరితోట. తోట మధ్యలో సాదులూ వంగ మొక్కలూవున్నాయి. ఇప్పుడు కొబ్బరి కాయలు పోయింది ఆ తోటలోనే!

మునసబు కుడిప్రక్క అరుగుమీది ఈ తాకు చాపపై కూర్చొని లంకాకు చుట్టలో చిక్కుకున్న పొగల్ని తాపీగా బయటికి లాగుతున్నాడు. పైకి ఏమీ జరగనట్లు గంభీరంగా కూర్చొన్నా జాగ్రత్తగా చూస్తే లోపల మండుతున్న అగ్ని కణాలు కళ్ళల్లో కనుపిస్తాయి ఆరడుగుల పైబడ్డ పొడవు. విశాలమైన ఛాతీతో పాటు బోరమీసాలు, గిరజాలజుట్టువున్న మునసబు గంభీర విగ్రహం, పూర్వపు రాజుల్ని జ్ఞప్తికి తెస్తూంటుంది- ఎంత కోపం వచ్చినా ఏ ఆవాంతరం వచ్చినా తొణకడు, బెణకడు. మనిషిని చూసి లోపల యేం ఆలోచనలు చేస్తున్నాడో చెప్పటం కష్టం. కోర్టు వ్యాపారాలకి, ఇంటి మర్యాదలకి చాలా ఆస్తి హారించినా పూరి వాళ్ళంతా యిప్పటికి ఆయన కను సన్నలలో మెలుగుతూనే వుంటారు. ఆ పూరి వాళ్ళకే కాదు—ప్రక్కనున్న రెండు మూడు పూళ్ళ వాళ్ళకి కూడా—మునసబు రాసు రాజు పేరు చెబితే తెరుకే! అరుగుకి రెండో ప్రక్క మోతుబరి రైతులు నరనయ్య చంద్రయ్యలు ప్రాణాలుగట్టినట్టు కూర్చున్నారు. గవర్నరుకు పాడిగార్డు లెలాగో మునసబుకు నరనయ్య చంద్రయ్యలు అలాగం అరుగుకు దూరంగా పాలేళ్ళిద్దరు చేతులు కట్టుకొనినిలబడ్డారు దూరాన్ని వున్న చెరువు దగ్గర, కబుర్లు వంక పెట్టి జాప్యంచేస్తూ, పనికొంపములుగుతుందేమోనని మునసబు యింటివైపు చూస్తున్నారు నీళ్ళకొచ్చిన ఆడవాళ్ళు

కరణం హడావుడిగా వంచ నర్దుకొంటూ వచ్చి "ఎలా పోయాయి కాయలు?" అన్నట్టు చూశాడు నరనయ్య వైపుకు. ఆ సమయంలో మునసబుని కదిలించినా సమాధానం రాదని తెలుసు. కరణం రావడంతో నరనయ్య కొంచెం ఊపిరి పీల్చుకొని—"పొద్దున్నే తోటతో పాటు తెలా వున్నాయో చూసొద్దామని యెడితే చెట్టు క్రింద కొబ్బరికాయ పడుంటంట రేత్రి రాలిందేమోనని తీసి చూస్తే గుంజిగుంజి కోసినట్టు ముచికంతా నలిగుందంట అనుమానం యేసు కొచ్చి పాలేర్ని చెట్టెక్కిస్తే ఒక గెలగెలంతా కోసేసుంది" అన్నాడు

"దొంగ వెధవ! కత్తేనా పట్టు కెళ్ళలేనట్టుంది గుంజి కోయిటానికి. ఆ యితే ఎన్ని కాయలు పోయాయో?"

"ముచికలు తెక్కెడితే పద్దాలు గున్నయి"

'బాగానే వుంది ఇదంతా రాత్రి జరిగిన పనే నన్నమాట!"

"ఏమో? నిన్న రేత్రిదాకా కుప్పలు కొట్టి, యింటికి ఎవరు రాలేదుగా. వణ్ణం తిన్న తర్వాత రాత్రి పదిగంటలదాకా కబుర్లాడుకొంటూ యిక్కడే వున్నామయ్యో' అయితే, అనలు సందేళకోసుం డాలి. లేకుంటే అర్ధరేత్రి కోసేసుండాలి. నా వుద్దేశం యిది—నందెసీకటిని జరిగిన పనేనని" అని దొంగతనానికి సంబంధించిన యావత్తు భోగట్టా యిచ్చాడు నరనయ్య.

"ఇంతకీ యెవడిపని అయివుంటుందో యిది?" అన్నాడు కరణం. ప్రశ్నలన్నీ ముగిస్తూ. ఆ సంగతి తెలిస్తే యింతసేపెందుకు? దీనికేమీ జవాబు యివ్వలేదు నరనయ్య మిగతావాళ్ళూ మాట్లాడలేదు కాస్సేపటికి మునసబు కరణం వైపుకుతిరిగి "నిలబడే వున్నారేం! కూర్చోండి" అని తిరిగి చుట్టనోట్లో పెట్టేసి ఆకాశంకేసి చూస్తూ కూర్చున్నాడు. కరణం పైనున్న గుడ్డతీసి దులిపి మునసబుకుకొంచెం యెడంగా కూర్చున్నాడు. ఎవరూ కూడా మాట్లాడానికి ధైర్యం చెయ్యక కత్తి కొనని కూర్చున్నట్టు కూర్చున్నారు దూరాన్నున్న కొబ్బరి చెట్లుకూడ నీళ్ళేం మాట్లాడుకొంటున్నారో విందామన్నట్లు ఆకైనా అల్లాడకుండా చెవులు రిక్కించి నుంచున్నాయి

ఉన్నట్టుండి "చంద్రయ్యా" అని పిలిచాడు మునసబు. సమాధానంగా అరుగు దిగివచ్చి పక్కనే నుంచున్నాడు చంద్రయ్య.

"చిల్లర బేరగాళ్ళను వాకబుచేసి వస్తావేంటి?"

"చిత్తం" పైగుడ్డ వేసుకొని బయలు దేరాడు చంద్రయ్య. వెళ్ళి పావుగంటలో తిరిగి వచ్చాడు చంద్రయ్య. యుద్ధంలో ఓడిపోయి వచ్చినవాడిలా వుంది ముఖం.

"ఏం? అంతపట్టలా?" నిశ్చలంగా అన్నాడు మునసబు ఆ అడగడంలో యెక్కడా ఆతృతన్నది లేదు

"లేదండి. నిన్న యియాలకూడ ఎవరూ కాయలు అమ్మకానికి తీసుకురాలేదంటండి ధర మందంగా వుంటం మూలాన్న పది రోజుల్నించి ఎవరూ కొంటమే లేదంట"

"అయితే కొట్టేసిన వెధవ అమ్మకుండా ఇంట్లోనే దాచివుంటా డన్నమాట"అన్నాడు కరణం చంద్రయ్య అన్న మాటమీద. కరణం అన్నయీ మాటతో మునసబు హఠాత్తుగా దొంగ దొరికేసినట్లు కనుబొమ లెగరేసి "నరనయ్యా! చంద్రయ్యను తీసుకొని ఆ 'కటారాళ్ళ' బ్రాళ్ళు తీసేరే మో కనుక్కురా లేదంటే యిల్లంతా సోయంగా సెతకాల్సి వస్తుందని చెప్పు!" అన్నాడు. అక్కడున్న వాళ్ళకి ఈ మాటతో ఒక్కక్షణం మతులు పోయాయి. మునసబు యేం మాట్లాడుతున్నాడో వాళ్ళకి అంతుపట్టలేదు.

• • •

'కటారాళ్ళ'ంటే మునసబు యింటికి యెదురుగా అల్లంత దూరాన్ని వున్న ఆ పాకవాళ్ళే. వాళ్ళది, మునసబుది ఒకటే కులం—క్షత్రియులు. అయితేనేం ఒకప్పుడు బ్రతికి, చెడిన కుటుంబం ఆ పాకల్లో వున్న పాతిక ముప్పయి రాచకుటుంబాలలో ఇంత తక్కువగా బ్రతుకుతున్నది వీళ్ళు ఒకళ్ళకుటుంబమే. వాళ్ళల్లోను విడకుటుంబాలున్నా వీళ్ళంత తక్కువగా ఎవరూ దిగజారిపోలేదు వాళ్ళు మగవాళ్ళు మోటబళ్ళు లాగటం, తట్టలు మొయ్యటం జాపోటంగానే చేస్తున్నారు. ఆ యింట ఆడవాళ్ళు కూడా—కూలిపనులకు పోకపోయినా—ఘోషా వదిలేశారనే చెప్పవచ్చు. ఎందేతంటే ఒక్క రాచకుటుంబాల మగాళ్ళకి తప్ప తక్కిన అన్ని కులాల మగాళ్ళకి అగుపిస్తూనే వుంటారు ఇంతవరకు ఆ వూళ్ళో పెద్ద కులాల బ్రాహ్మల దగ్గరనుంచి, ఆఖరు కులాల వాళ్ళవరకు, రాచకుటుంబాలవాళ్ళని యెదిరించినవాళ్ళొక్కళ్ళూ లేరు మర్యాదవల్ల అనండి, భయంవల్ల అనండి, ఇప్పటికీ ఆ వూరి వాళ్ళంతా రాజుల్ని అందర్నీ 'అండి' అని, 'రాజుగారు' అని సంబోధిస్తూనే వుంటారు ఇటువంటి మర్యాదలు. అంత నీచంగా బ్రతుకుతున్నా 'కటారాళ్ళు' కూడ పొందుతూనే వున్నారు. తక్కిన రాచకుటుంబాలవాళ్ళు కూడ పై పై మర్యాదల్లో 'కటారాళ్ళ'ని ఇంతవరకూ కూడ తమతో సమానంగానే చూస్తున్నారు లోపల ఎన్ని పొరపొచ్చాలున్నా, అటువంటిది ఈ నాడు మునసబే స్వయంగా గౌరవమైన తన కులంవాళ్ళ మీద దొంగతనం కడుతున్నాడంటే ఎటువంటి వాళ్ళకైనా ఆశ్చర్యం వెయ్యదూ!

"గడప దాంగుల్లా అలా నిలబడి చూస్తారేంటో? కటారాళ్ళింటికెళ్ళి వాకబు చేసి రమ్మంటే వినపట్టంలా?" అన్నాడు కోపంగా మునసబు, ఆశ్చర్యంలో మునిగివున్న నరనయ్య, చంద్రయ్యలవైపు చూస్తో. అడుగులో అడుగు వేసుకుంటూ బయలుదేరారు యిద్దరూను ఈ తతంగం అంతా దూరంనుంచి వింటున్నట్లున్నారు "కటారాళ్ళ" అన్నతమ్ము లిద్దరూ. వీళ్ళిద్దరు దగ్గరగా రాగానే ఏదో పనిలో మునిగినట్లు రాటలకి కట్టిన గేదెల్ని విప్పుతున్నారు దగ్గరకు వెళ్ళి నరనయ్య ఏదో అడిగినట్టున్నాడు.

"మేం తియ్యలేదు" అన్నాడు అన్నగారు.

మళ్ళీ నరనయ్య ఏం అడిగాడో ఏమో, "కన్నాలేసుకొని బతికే గతి పట్టలేదు యింకా" అని కోపంగా గేదెమీద వంక పెట్టి బూతులు లంకించుకొన్నాడు తమ్ముడు.

లోపల్నించి "కూటికి తక్కువోళ్ళ మయినా కులానికి తక్కువోళ్ళం కాదు, యెదవపన్లు చెయ్యటానికి" అంటూ దోడగొంతుక. ఇవతలనుంచి సంభాషణ వింటున్న మునసబు మండిపడి, "ఓయబ్బో! దొరకనంతవరకు అంతా దొరలే! చూత్తారేం లోపలికెళ్ళి చెత కండో!' అని గర్జించాడు.

మునసబు కేకతో అవతలి యింటినుంచి కేకలు వినపడకపోయినా సనుగుళ్ళు, తిట్లు మాత్రం సన్నగా వినిపిస్తూనే వున్నాయి. మునసబు మాటలు ఊతంతో ధైర్యంగా పాకలోపలికి వెళ్ళారు నరనయ్య, చంద్రయ్యలు—కాయలు వెతకడానికి

కాస్సేపటికి వేలముఖాలు వేసుకొని తిరిగి వచ్చారు యిద్దరూ. వీళ్ళ ముఖాలు చూడగానే కోపంతో మునసబు ముఖం జేవురించిపోయింది. ఒక ప్రక్క కాయలు పోయాయన్న కోపం, మరో ప్రక్క సాటి కులంవాళ్ళమీద అన్యాయంగా దొంగతనం కట్టి తక్కువ కులంవాళ్లు చేత ఇల్లు కూడా సోదా చేయించామన్న సిగ్గు, అవమానమూను. ఈ బాధంతా నిజానికి కాయలు పోయినందుకు కాదు వెధవకాయలు తనఖర్చు పెడుతున్న దాంట్లో యెన్నివందల వంతు! దొంగ

(మిగతా 6 వ పేజీలో)



కమ్యూనిటీ ప్రాజెక్టు కృషి

(3 వ పేజీ తరువాయి)

కార్యక్రమం కింద ఈ కాల్వనీటిని విని యోగించి రెండవ పంటకు పర్యాప్తం చేయాలనిత లంచబడింది

స్థానిక రైతులు పిడుగుడి, అధికారులతో సంప్రతించిన మీదట వెదురుపాక-రాయవరం ప్రాంతంలో కొన్ని బ్లాకులను ఎన్నిక చేశారు. ఈ వేసవి కాల్వ కింద రెండవ పంట పండించని భూములలో దీనిని ఎన్నిక చేశారు. ఒకటి రెండు మైళ్ళ దూరంలో ఆరు పంపులు పెట్టి తుల్యభాగ నుంచి నీరు తోడి వెయ్యి ఎకరాలకు రెండవ పంటకు నష్టపరిహారం చేస్తారు. ఈ పంపుల ఖరీదు దాదాపు 30,000 కాగలదని అంచనా వేశారు. సహకార పద్ధతిపై రైతులే ఈ ఖర్చును భరిస్తారు. సమష్టిగా ఈ పంపులను కొని, నడుపుకుంటారు

ఈ ప్రణాళిక దిగ్విజయం కావడానికి విద్యుచ్ఛక్తి నష్టపోయి అత్యవసరం ఇక్కడ 26 గ్రామాలకు విద్యుచ్ఛక్తి నష్టపోయికగాను విద్యుచ్ఛక్తి ఖర్చు పరిశోధనలు పూర్తిచేశారని, అందులో పేలిక్కపోలునుంచి రాయవరానికి కూడా లైను వున్నదని నాకు తెలియవచ్చింది

ఈ ప్రణాళిక వెంటనే అమలుజరగాలంటే ముందుగా లక్ష రూపాయల ఖర్చు అవసరమని, ప్రాజెక్టు నిధికుంచి ఈ సొమ్మును విద్యుచ్ఛక్తిశాఖవారు అప్పుగా తీసుకొని జరిపించాలనే సూచన జరిగింది కూడా.

మధ్యభాగ ప్రణాళిక అమలు జరపడం వల్ల అదనంగా 10,190 బస్తాల ధాన్యం ఉత్పత్తి చేయవచ్చునని, మొదటి పంటకు ఆకుమళ్ళు, నాట్లు ముందుగానే పడి పెట్టి ఫలసాయం తీయడానికి వీలు కలుగుతుందని చెప్పబడుతున్నది కూడా

గొట్టం బావులు

ఈ ప్రణాళికలు మాత్రమే కాక పలేరు ప్రాంతంలో గొట్టం బావులు ఏర్పాటు చేసి ఇప్పటి ఇరిగేషన్ వనతులు పెంచడానికి ప్రాథమిక ఏర్పాట్లు జరుగుతున్నవి

మేలురకం విత్తనాలు, రైతులకు అనువైన ఎరువులు పంచిపెట్టడానికి కూడా ప్రాజెక్టు సిబ్బంది తగిన ఏర్పాట్లు చేసింది. పంటల తెగుళ్ళ నివారణకు కృషి జరుగుతున్నది కంపోస్టు తయారీకి గోతులు త్రవ్వడం, ఆకు ఎరువును యివ్వగల అనేక చెట్లను నాటడం జరుగుతున్నది. ప్రాజెక్టుసిబ్బంది డిసెంబరు (1952) నివేదికలో వీని వివరాలు ఇలా వున్నవి.—38 కంపోస్టు గోతులకు కప్పు వేయడం జరిగింది. 41 గోతులు తవ్వారు. 72 పెంటపోగులు కప్పబడినవి. 1,746 చెట్లు నాటబడినవి చెట్లు నాటడంలో రకరకాల వేలమొక్కలను ఎన్నిక చేశారు కూడా

ఈ ప్రణాళికతల్లో వుండే ఫలితాలు కనులకు మిరుమిట్లు గొలిపేవిగా వుండకపోవచ్చును కాని క్రమక్రమంగా గానీ నాటి లాభం అందుబాటు కాదు.

అగ్నేయ ఆసియా రక్షణ

చర్చలలో పాల్గొనడానికి న్యూజిలెండ్‌కు ఆహ్వానం

వెల్లింగ్టన్, (న్యూజిలెండ్) ఫిబ్రవరి 13—అగ్నేయ ఆసియా రక్షణ సమస్యను గురించి సంప్రతింపులు జరిపేనిమిత్తం ఒక సైనిక సంస్థను స్థాపించడం విషయమై జరగనున్న చర్చలలో పాల్గొనవలసిందిగా న్యూజిలెండ్ ఆహ్వానించబడినట్టు విదేశాంగ మంత్రి క్లిఫ్టన్ వెల్ నేడు ప్రకటించాడు.

అమెరికా ఆధ్వర్యంక్రింద ఏర్పాటు చేయబడిన ఈ చర్చలు వాషింగ్టన్‌లో నేడు ప్రారంభం కాగలవని ఆయన విశదం చేశాడు

అగ్నేయ ఆసియా రక్షణ విషయమై పరస్పరం సంప్రతింపులు జరపడానికి స్థాపించబడుతున్న అయిదు రాజ్యాల లైజాన్ సంస్థలో చేరడానికి అమెరికా అంగీకరించినట్టు వెలువడిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా తెలియజేశాడు

యూరోపియన్ రక్షణ సంస్థ

మిస్టర్ డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 12— యూరోపియన్ రక్షణ సంస్థ "నిర్జీవమైనదే కాని నిర్జీవమైపోలేదని" ఈ మధ్యనంలో తాను ఎన్నడు యూరప్‌లో చేసినప్పుడు తనకు నమ్మకం కుదిరినట్టు అమెరికా విదేశాంగ మంత్రి మిస్టర్ డల్లెస్ నేటిరాత్రి ఇక్కడ ప్రకటించాడు.

యూరోపియన్ రక్షణ సంస్థ కార్యరూపం పొందగలదనే తాను విశ్వసిస్తున్నట్టు మిస్టర్ డల్లెస్ తోకలిసి, పారిస్‌లో పర్యటనచేసివచ్చిన అమెరికన్ పరస్పర రక్షణ సంస్థ నిర్మాణకర్త మిస్టర్ హెరాల్డ్ స్టాసెన్ కూడా పేర్కొన్నాడు

బొంబాయి, ఫిబ్రవరి 11—అమెరికాకు జరి చీరలు ఎగుమతిచేస్తారని తెప్పించాలని బొంబాయిలో ఒక బట్టలవర్తకుని మోసం చేసి డబ్బును చీరలను కాజేసిన నేరానికి బొంబాయి, ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ముందు "పెద్దమనుష్యుల"కు శిక్షలు విధించబడినట్టు తెలియవచ్చింది.

ఎవరు దొంగలు?

(5 వ పేజీ తరువాయి)

వెధవకి ఎన్నిగుండె జ్లేగపోతే పూరంతకి చెప్పి, గొప్పవాడుఅయిన తనంతోటలోనే దొంగతనం చెయ్యగలడని! తనని ఎంత అలుసుగా చూడకపోతే యింతపని చేయగలడు? ఇది ఎంత అవమానం తనకి దీంతో పట్టుదల కోపం మరీ యెక్కువైంది మునసబుకి అరుసుదిగి అటూ యిటూ పచారు చెయ్యడం మొదలు పెట్టాడు గుండెల్లో మండుతున్న మంట పొగలు కళ్ళలోంచి బయటకు వస్తున్నాయి

• • •

"ఇదంతా ఆ యిడిగ మంగి కొడుకు పనే అయివుంటాడండి" మెల్లగా అన్నాడు నరసయ్య "ఎవరు? గంగులా! వాడలాంటివాడుకాదోయ్ ముక్కుసూటిగా పోయే మనిషి అన్నాడు కరణం.

"అబ్బ! పైకలా రంగనాచిలా కనపడతాడుగాని అడు ఉత్తికొంగ, యెరవండి. ఎనకోపాలి బాబుగారి చెంబొగట పోతే ఆడిపల్లే దొబ్బేసింది కూడాను" అన్నాడు చంద్రయ్య నరసయ్య మాటని బలపరుస్తూ పలారు చేస్తున్న వాడప్పుడు తనకు తనను నమ్మకం కుదిరినట్టు ఆమెరికా విదేశాంగ మంత్రి మిస్టర్ డల్లెస్ నేటిరాత్రి ఇక్కడ ప్రకటించాడు.

యూరోపియన్ రక్షణ సంస్థ కార్యరూపం పొందగలదనే తాను విశ్వసిస్తున్నట్టు మిస్టర్ డల్లెస్ తోకలిసి, పారిస్‌లో పర్యటనచేసివచ్చిన అమెరికన్ పరస్పర రక్షణ సంస్థ నిర్మాణకర్త మిస్టర్ హెరాల్డ్ స్టాసెన్ కూడా పేర్కొన్నాడు

బొంబాయి, ఫిబ్రవరి 11—అమెరికాకు జరి చీరలు ఎగుమతిచేస్తారని తెప్పించాలని బొంబాయిలో ఒక బట్టలవర్తకుని మోసం చేసి డబ్బును చీరలను కాజేసిన నేరానికి బొంబాయి, ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ముందు "పెద్దమనుష్యుల"కు శిక్షలు, జరిమానా విధించాడు.

లేమి అటువంటిది చెంబు పోయిందనే టప్పటికి మునసుకి చాలా కోపం వచ్చింది వెధవ చెంబుకోసం ఎవడు యింతపని చేశాడా అని ఆశ్చర్యం వేసింది ఇవాళ చిన్నవస్తువైంది రేపు పెద్ద వస్తువు అవుతుందని వెంటనే వాకబు చేస్తే ఆ చారిని కోతలు కొయ్యటానికి కూలీలు వెళ్ళారని, మొట్టమొదట వెళ్ళింది యీడిగమంగి, కటారాళ్ళ కుర్రాడు అని అక్కడున్న పాలేళ్ళు, కూలీలు అంతా కూడ చెప్పారు ఇంక తీసవాళ్ళు ఇచ్చిన రెయవరో ఒకరు అప్ప యింకోళ్ళ లేదు తన కులంవాడు దొంగతనంచేసి పుండడు కదా! పుంగీ తినటం, లేకుంటే పస్తుండి, చావటం అప్పు' తన క్షత్రియకులంవాడు మానాభిమానములు వదలి అటువంటి పని చేస్తాడా? అందులోను వెధవది యింతా చేస్తే దాపాయి చెయ్యని యిస్తడిచెంబు! దాంతో పదిమందీకూడా మంగే తీసుంటుందని చెప్పటం, తను చెయ్యి చేసుకోనేదాకా రావటం జరిగింది అయినా చెంబు దొరకలేదు కాని దొంగతనం మాత్రం మంగిమీద స్థిరపడింది. ఇది జరిగిన ఇరవై రోజులకి కటారాళ్ళ కుర్రాడు చెంబుతో పాటు తీస్తున్నాడు తీరా చూస్తే అది తన చెంబే! తర్వాత తను దాన్ని చాటుగా పిలిచి "ఇదేపని రాదకుటు బంలోపుట్టి" అని గట్టిగా చీవాట్లువేసి చెంబు లాక్కోవటం జరిగింది. కాని, ఈ విషయంమాత్రం మూడవకంటివాడికి తెలియదు. ఇంతవరకు అందుచేతనే ఇప్పుడు కాయలు దొంగతనంకూడా వాళ్ళపనే అయి వుంటుందని పది మందిలోను ఇల్లు పోదా చేయించినా దొరకలేదు.

ఆ కారణంచేతనే ఇప్పుడు మునసబికి గంగులిమీద దొంగతనం కట్టడం అంటే మనస్సు వెనకంజ వేస్తూవుంది, ఏమో! తన తల్లిని అనవసరంగా కొట్టారనే కోపముతో వాడే ఎందుకు దొంగతనం చేసి వుండకూడదూ? అరిదుకనేమో తనంటే చాలా నిర్లక్ష్యంగా వుంటున్నాడు అతని మనస్సులో పెట్టుకొనే వాడిప్పుడు యీ దొంగతనం చేసుంటాడు. అందులో, చంద్రయ్య చెప్పినట్టు, పొగరుమోతు వెధవకూడాను. తనకి తరు ఇలా సమాధానం చెప్పుకోగానే కోపంలో కండువా అయినా పైమీద వేసుకోకుండా వెంటనే గంగులింటికి బయలుదేరాడు మునసబు ఏం కొంప ముంచుకుందేమోనని నరసయ్య, చంద్రయ్య పాలేళ్ళిద్దరు వెంట పడ్డారు మునసబుకి కరణంమాత్రం కదలేదు.

• • •

గంగులు చెట్టుకు మెలివేశి సారక్రాడు పేరుతున్నాడు మంగిపాకముందు కూర్చుని కుందలు కరుకుతోంది మునసబుని పరివారాన్ని చూడగానే పై ప్రాణాలు పైకిపోయాయి మంగికి ఏదో కొంప మునగందే మునసబు అలా రాడని తెలుసు మంగికి. భయంతో రాని నవ్వుని తెచ్చుకొంటూ ఇలా దయచేశారు...కామందులు? అంది పనకుతూ. "బాబుగారి తోటలో కొబ్బరి కాయలు పోయాయి తెలుసా..." అన్నాడు నరసయ్య. మునసబు తరఫున వకాల్తా తీసుకుంటూ. కొంచెం ఎడంగా నుంచుని సంభాషణ ఆలకిస్తున్నాడు మునసబు

"చిత్తం...యిన్నానండి..."

"ఇటటంకాదు. మీ వోడే తీసేడని..."

"మావోడాండి? రామ! రామ! ఆడనుమంటోడు కాదండి. బాబుగారికి తెలియదాండి! ఇన్నాళ్ళనుట్టి కూలిపని సేత్తుండాడు. ఎన్నడయినా ఇనుమంటి మాటాడ్డాండి?"

"దొంగకబుర్లు కట్టిపెట్టవే నిన్న రేత్రి యింటికాడ ఏం చేస్తున్నావు రా?" అన్నాడు గంగులివైపు తిరిగి నరసయ్య

"ఇంటికాడ లేనుండి" అన్నాడు గంగులు కాదుని మెలిపెడుతూ.

"ఎక్కడికి వెళ్ళావు?"

"తోనుకండి"

"తోనుకా! యిన్నావంటే. ఈడికి రేత్రిపూట తోనుకెళ్ళాల్సిన పనేం వొచ్చింది? దొబ్బేసిన కాయలు అమ్మటానికి తప్పితే?" అన్నాడు నరసయ్య మంగివైపు తిరిగి.

"కాదండిబాబు కొత్త సినిమా వొస్తే సూట్టానికి యెళ్ళాడండి మీ కెవరో కిట్టనోళ్ళు .."

చంద్రయ్య అడ్డువచ్చి. "అదిగో! రంగు బయటపడింది దొంగయెదవ కాయలు తోనుకట్టికెళ్ళి కామేశుని జల్సాగా సినిమాకి కర్చుపెట్టేశాడు" "దొంగతనాలుచేసి సినిమాలకెళ్ళగలిపట్ట లేదండి" అన్నాడు గంగులు పెడసరంగా "లేకపోతే యెక్కడనుంచి వచ్చినయిరా డబ్బులు? మీ బాబుకూడ పెట్టిన సంపా ఏనలోంచి పట్టుకెళ్ళావా?

ఈ మాటతో గంగులికి కోపంతో నట్టింటా ఉడికిపోయింది. "డబ్బులెక్కడియా? పట్టపడి కూలిచేసుకుంటే వచ్చిరయండి మేపం అంపరి ఆస్తులూ కవుళ్ళకి తీసుకొని మంబాలెగ్గొట్టి సంపాయించట్టంలేదండి" అన్నాడు రుసుగా

ఇంత సేపట్నించి మౌనంగా వింటున్న మునసబుకి అరికాలిమంట నెత్తికెక్కింది గంగులి దగ్గరగా వెళ్ళి "దొంగ యదవా! దొంగపనిచేసి యింకా కూస్తున్నావేంట్రా" అని పాలి దవడమీద కొట్టాడు.

మునసబుది కండలు తీరిన శరీరం పదేనా, అందులోను కోపంతో బలంగా కొట్టటం మూలాన్ని గంగులి నుంచి పైన్న కింపమీద అయిదుపళ్ళు యెరగా పేలాయి మంగి కియంతో వచ్చి పోయింది కొడుకుని అపుచేద్దామని యెంత ప్రయత్నించినా గంగులు గుడ్డ నీళ్ళు కక్కుకుంటూనే, "ఎవరియండి కూతలు? నేను నిజంగా తియ్యలేదని చెప్పటంలా? ఎనకోపాలి మాయమ్మ మీదా యిలాగే దొంగతనం కట్టారు. నన్ను కొట్టడానికి మీకేం పంక్కుందనో అన్నాడు ఉడుకుమోతు తనంతోటి ఉక్రోషంతోటి పణకుతున్న గంగులు

ఈ సమాధానంతో మునసబుగారి ఆత్మాభిమానం యింకా దెబ్బతింది యెధవనని చేసి యింకా మేంటిరా వాసుతున్నావు? రాజకీయాలు కూట్టాడుతున్నావేంటి? కమ్యూనిస్టు వాసంపనున్నావా తరిలిం దేంటి? పాక్కుంటున్నావు! ఇదిగో వాకీమిటో చూపిస్తా వయి! చంద్రయ్యా! పైకిలుమీద టవుకుళ్ళి చిట్టిలంక మునసుబుగారు రమ్మంటున్నారని సబిస్పెక్టరుగారిని తీసుకురా" అని చరచరా యింటివైపు వెళ్ళాడు మునసబు, "రకిం చండి బాబు" అని కాళ్ళమీదపడి గోల పెడుతున్న మంగిని తోసేస్తూ.

మునసబుగారింటి కోడిపుంజులు రుచి ఆ సాయిబు సబిస్పెక్టరుగారికి బాగా తెలుసు పొలం కొట్లాటకేసుకని, నాయుడు కోడలు నూతిలో పడ్డప్పుడు, యిదివరలో వాలుగైదుసార్లు ఆయన వచ్చినప్పుడల్లా యినస్పెక్టరు 'కంచా' మునసబు యింట్లోనే అడిగాక మునసబు ద్వారా కొద్దో గొప్పో చాలా సార్లు తిన్నవాడుకూడాను అటువంటిది మునసబు కబురంపితే సాయిబుగారు రాకుండా వుంటాడా?

"చిట్టిలంక మునసబు, అల్లూరి రామరాజుగారి తోటలో, 'మంచం మంగి' కొడుకు గంగులు పదమూడు కొబ్బరి కాయలు దొంగతనం చేసినట్లున్నా, దాన్ని గురించి నదరు మునసబు మోతుబరి రైతులు నరసయ్య, చంద్రయ్యలు వెంట వెట్టుకొని వెళ్ళి గంగుల్ని అడగ్గా అ పెద్దమనుష్యుల్ని గంగులు పరుష వాక్యం లాడినట్టున్నా .. .." అయిరు నిమ పాలలో చార్జిషీటు తయారుచేశారు. యిన్ స్పెక్టరు సాహెబుగారు మంగి మునసబుగారి కాళ్ళమీద, యిన్ స్పెక్టరుగారి కాళ్ళమీదపడి గోలగోల పెట్టింది లంకపొగాకు పొగతో గుండెను మరింత గట్టి చేసుకున్నారు మునసబుగారు, బూటు గదమాయింపుతో మంగి నోటిని 'షటప్', చేయించారు యిన్ స్పెక్టరుగారు. తల్లి రోదనచూసి గంగులికి కన్నీళ్ళు యెంత ఆపుకుందా మనుకున్నా వెబ్బలవలా ఉబికి వచ్చాయి. రెండు కళ్ళనించి బొటబొటా కన్నీళ్ళు ప్రవహించాయి. తనులేకుండా తన తల్లి ఎలా బ్రతక గలుగుతుంది? దానికి సలవరంవస్తే యెవరు చూస్తారు? వెంటనే మునసబు పాదాలమీద పడి తప్పు క్షమించి రక్షించండి బాబు" అని బ్రతిమాలదామనుకొన్నాడు నోటివరకు కూడ వచ్చింది వెంటనే ఆత్మాభిమానం అడ్డువచ్చింది. ఛీ! ఆ రాకమనుడి పాదాల మీదా? తను తప్పుచేయాలే చేశానని యెలా చెప్పుతాను. చెప్పినా తన్ని వదిలిపెడతారా? మరి వాలుగు తన్ని తన తాతల ముత్తాతలందరిమీద దండకం విప్పుతారు. వీళ్ళంతా కూడ ఒక్కటే రాళ్ళు రప్పలు తప్ప మానవులు కాదనుకొన్నాడు, గంగులు.

గంగులికి, కోర్టువారు దొంగతనం చేసినందుకు పదిరోజులు, పెద్దమనుష్యుల్ని దూషించినందుకు యిరవై రోజులు వెరశి నెలరోజులు కఠినశిక్ష విధించారు.

అవాలిటికి ఎనిమిది రోజులైంది గంగుల్ని జైలుకు తీసుకువెళ్ళి, భోజనం చేసి అరుగుమీద ఒక్కడూ కూర్చొని తీరిగ్గా పొగాకు పాయల్ని తీసుకుంటున్నాడు మునసబు. పల్లెపట్టంలో సంక్రాంతి శోభతో కళకళ్లాడుతూవుంది. సంక్రాంతి అంటే ఎలా వచ్చుకుంటుందో, ఆశోభని. ప్రకృతి అంతా కూడా విచిత్రమైన కళకాంతులతో మెరిసిపోతూ వుంటుంది నీరసించి పోయిన మనుష్యులకుకూడ సంక్రాంతి అనగానే ఆనందంతో హృదయాలు నాట్యం చేస్తాయి

బండి గంగన్న కొడుకుని భుజాన్నేసుకొని, చేతిలో రెండు కొబ్బరి కాయలు పట్టుకొని ఆ దారిని వెడుతున్నాడు' మునసబు చిరునవ్వు నవ్వుతో "ఏరోయ్. ఎక్కడ్నుంచి?" అన్నాడు.

"మాణిక్యం కొట్టుకాడ నుంచండి" అన్నాడు సుబ్బన్న.

"వంటి విశేషం కొబ్బరికాయల్ని తీసుకెళుతున్నావు" అన్నాడు కొబ్బరి కాయల్ని జాగ్రత్తగా పరీక్షిస్తూ.

"రేపు బళ్ళపూజకదండి!" నవ్వుతూ అన్నాడు సుబ్బన్న.

"ఓహో! ఏం యీ యేడు కోడిని ఎయ్యటం లేదేంటి?"

"లేదండి. కొనాలంటె అయిదారు రూపాయలు అయిపోతయ్యండి పైగా ప్రాణిహింస. దానికన్న యిదే బాగుండుద్దండి"

"సరేలే, భోజనం యింకా కాలేదేమో వెళ్ళిరా." "చిత్తం" అని వెళ్ళిపోయాడు సుబ్బన్న

సరిగా తన తోటలో కాయలే అని. అందులో అనుమానంలేదు ఆ చిట్టు ప్రక్కల నాలుగైదు బళ్ళలో తన తోటలో కాసేటంత పెద్ద కాయలు ఎక్కడా కాయలు మాణిక్యం కొట్లోకి ఎలా వచ్చాయి అని? ఎవడేనా మళ్ళీ కోసేసి అమ్మేడా? వెంటనే కండువాపైన వేసుకొని మాణిక్యం కొట్టు వైపుకు బయలుదేరాడు మునసబు

గట్టిపెట్టి దిగ్గిర తీరిగ్గా సున్నపు చిల్లర లెక్క పెట్టుకొంటున్నాడు మాణిక్యం అరుసు వాటుగా మునసబు జాగ్రత్తగా చూడగానే కొబ్బరి అయిదు అంత పరయింది మాణిక్యానికి లాభ నష్టం తెచ్చుకొని ఏదో గొణగబోయేలోపు మునసబు అడ్డువచ్చి.

"ఎక్కడి వా కొబ్బరికాయలు?" అని గర్జించాడు.

"ఎ...ఎ...ఏకాయలండి .."

"అవే యిప్పుడు సుబ్బన్నకమ్మిరవి"

"హా .హా... హా అవాండి...అవి అని ."

"దొర్కు టీలుస్తా సరిగ్గా చెప్పు" మాణిక్యం చొక్కా పుచ్చుకోబోయి తీసివేసి గట్టిగా గుంజులాడ అన్నాడు మునసబు మాణిక్యం వణికిపోయాడు "చిత్తం .చిత్తం చెప్తానండి" అన్నాడు.

"చెప్పు" అని గర్జించాడు మునసబు ఎర్రగా కాల్చిన సీసపు గుళ్ళల్లా మెరుస్తున్నాయి మునసబుకళ్ళు, "చిత్తం చిత్తం బాబుగారు చెప్పొద్దిన్నరండి. ..

" ...ఆయేళ ఒకరోజున సీకటడ్డాక సంచిలో పదమూడు కాయలు తీసుకొచ్చి రెండుపీకిట్ట లియ్యమన్నారండి 'బాబుగారికి సెలిస్తే చంపేస్తారు. నే నియ్య నన్నానండి "ఇస్తావా చస్తావా" అని బెదిరించి మరీ తీసుకెళ్ళారండి .... ."

'ఇంత కాలం నాతో ఎందుకు చెప్పలేదు" అన్నాడు మునసబు ఉక్రోషంతో.

"ఈ సంగతి ఎవరితోనన్నా చెపితే బుర్ర చితక్కొట్టేస్తా జాగ్రత్త అని దడిపించి తీసుకెళ్ళారండి," అన్నాడు మాణిక్యం, పులిముందు మేకలా వణుకుతూ

పెద్ద పర్వతం పెళపెళా విరిగి నెత్తి మీద పడుతున్నట్టు, ఎదురుగుండా వున్న పన్నీ గిరగిరా తిరిగిపోతున్నట్టు అనిపించింది మునసబుకి. అవమానంతో పాదాల నుంచి శిరస్సువరకూ శరీరం అంతా రగిలిపుచుపోయింది ఇంకా పాలుబాగే పసిబిడ్డనుకొన్న తన కొడుకు పదిహేనేళ్ళన్నా లేవు బీడీలు కాలుతున్నాడా? ఆ బీడీల కోసం దొంగతనమా? వాడింతవాడని తను ఎప్పుడూ అనుకోలేదే! ఎంత పొగరు మోతుతనం కాకపోతే మాణిక్యాన్ని బెదరించి మరీ కొంటాడా? ఛీ ఛీ ఎంత అవమానం తనకి పైగా తన కొడుకు చేసిన వెధవపనికి అన్యాయంగా గంగుల్ని జైలుకు ఎంపించాడే! ఈ సంగతి ఎవరికైనా తెలిస్తే తన పరువు యింకేమున్నా మిగులుతుందా!

"ఈ సంగతి యింకెవడి చెవిన నన్నా పడిందా! కపళ్ళారీ!" అన్నట్టు మాణిక్యం వైపు ఒక్క తుణంసేపు తీక్షణంగా చూసి గబగబా యింటివైపు వెళ్ళిపోయాడు మునసబు

• • •

ఇప్పటికి మంగి విషయంగాని, గంగులి విషయంగాని ఎప్పు డొచ్చినా, పూళ్ళో పెద్దలదగ్గరనుంచి పిన్నలవరకు అంతా కూడ వాళ్ళని "దొంగ వెధవలు" అనే సంభోధిస్తూంటారు. ఆ మాటలు విన్నప్పుడల్లా మునసబుకి గుండెల్లో ఎవరో కెయ్యి పెట్టి కలచివేస్తున్నట్టు, కాళ్ళ క్రింద భూమి దొలుచుకుపోతున్నట్టు, పీకిమీద ఎవరో కూర్చొని నులిపేస్తున్నట్టు బాధ పడిపోతాడు.

పర్వ్యాలో భూకంపం

ఒక గ్రామం తుడిచివేత : 1,500 మంది హత క్షతగాత్రులు

టెహరాన్, ఫిబ్రవరి 13—పర్వ్యాలో నిన్న పెక్కు ప్రాంతాలలో భూమి తీవ్రంగా కంపించింది. టెహరాన్‌కు 200 మైళ్ళు తూర్పుగా పారద్‌కు సమీప గ్రామంలో నివసిస్తున్న 1,500 మంది ప్రజలలో 50 మంది మినహా మిగతా వారందరూ గాయపడడమో, మరణించడమో జరిగిందట

ప్రభుత్వం ఈ ప్రాంతానికి వెంటనే వైద్యాన్ని, రెడ్‌క్రాస్ దళాలను పంపించింది,

ఐసెన్‌హోవర్ విదానాలు

ఇండియా భయసందేహాలు

న్యూయార్క్, ఫిబ్రవరి 11— ఇటీవల ఇండియాలో, అమెరికాల మధ్య సంబంధ బాంధవ్యాలు చెడిపోగల సూచనలు కనిపించడానికి ఇండియాను రిపబ్లికన్ పార్టీ విధానం పట్ల గల భయసందేహాలు చాలా వరకు కారణం అని ప్రస్తుతం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అమెరికన్ ఫుల్‌బ్రైట్ ప్రొఫెసర్ మిస్టర్ వార్నర్ డి పామర్ నిన్న "న్యూయార్క్ టైమ్స్" పత్రికలో ప్రకటించిన వ్యాసంలో పేర్కొన్నాడు.

ఇండో-అమెరికన్ సంబంధ బాంధవ్యాలు క్రమంగా చెడిపోగల అవకాశాలు కానవస్తున్నట్టు ఇటీవల "న్యూయార్క్ టైమ్స్" పత్రికకు దాని న్యూఢిల్లీ విలేకరి ఎంపిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ప్రొఫెసర్ పామర్ ఇంకా కింది విధంగా పేర్కొన్నాడు.

'క్రిందటి నవంబర్‌లో అమెరికాలో జరిగిన ఎన్నికలలో రిపబ్లికన్‌లు గెలవడమేమి, తరవాత ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, విదేశాంగ మంత్రి డల్లెస్ చేస్తున్న ప్రకటనలేమి అమెరికా సైనికవాదం పట్ల, అభివృద్ధి నిరోధక దృక్పథం పట్ల ఇండియాకు ఇదివరకేగల భయసందేహాలు ద్విగుణీకృతములైనాయి. దీనికి తోడు కాశ్మీర్ సమస్యపై ఇండియా అభిమతానికి పూర్తిగా వ్యతిరేకంగా భద్రతా సంఘంలో బ్రిటన్, అమెరికాలు కలిసి తీర్మానాన్ని ప్రతిపాదించడం, మధ్యప్రాచ్యారక్షణ సంస్థలో పాకిస్తాన్‌ను ఎలాగైనా చేర్చడానికి ప్రయత్నాలు జరగడంలో అమెరికాపట్ల ఈ వ్యతిరేకభావం మరింతగా హెచ్చిపోయింది,

"మొత్తంమీద ఆంగ్లో-అమెరికన్ రాజ్యకూటం ఆసియా ప్రజల అభిమతాన్ని, వారి హృదయాలనుగురించి వారితో సంప్రతించకుండానే ఆసియా భవితవ్యాన్ని నిర్ణయించగల విధానాలను అనుసరిస్తున్నదని భారతప్రజలు విశ్వసిస్తున్నారు.

"ఇండియాకు సంబంధించినంతవరకు ఐసెన్‌హోవర్ వాయాంపై దానికి సదభిప్రాయం కలగలేదు పైగా, ఇండియా ఆదరాభిమానాలను చూరగొన్న అమెరికా రాయబారి మిస్టర్ చెస్టర్ బౌల్స్‌ను బదిలీచేసి తత్సమస్థానే మరొక కొత్త రాయబారిని నియమించడానికి అమెరికన్ ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టు వార్తలు వచ్చాయి కూడా.

'కనుక, ఈ పరిస్థితులలో మిస్టర్ బౌల్స్‌ను బదిలీ చేయకుండావుంచే, అది ఇండియా భయ సందేహాలు చాలావరకు తొలగడానికి దోహదకరం కాగలదని నేనే చెప్పవలసిరాదు"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—బ్రిటిష్ సైన్యంలో గూర్కా సైనికులను చేర్చుకునేందుకై విడివిడిగా కూడా ఎవ్వరినీ ఇండియా భూభాగంనుండా రానివ్వజాలమని బ్రిటిష్ ప్రభుత్వానికి, నేపాల్ ప్రభుత్వానికి కూడా ఇండియా ప్రభుత్వం తెలియచేసిందని నేడు పార్లమెంట్‌లో ప్రధాని నెహ్రూ చెప్పడించారు,

విపణివీథి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 14—

అమ్మకం వస్తు	రు.	అ.	పై
సవరం చిల్లరధర	60	12	0
పాట్లా బంగారం	91	6	0
మూసా బంగారం	89	5	0
వెండి వందతులాలు	167	8	0
వెండి చిల్లరధర	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు) మిషన్ సరకు 169-0-0 170-0-0

వేరుసెనగ నూనె బజారు ధర —

3% ఎస్. ఎస్. ఎ. రెడి	348-0-0
కొబ్బరినూనె కొలంబో (37½ పౌను)	
(ఎం. ఎస్. బ్రేండ్)	32-8-9
అరోస్స్ బ్రేండ్	33-0-9
ఎవరెస్ట్ బ్రాండ్	33-0-9
పంచదార (2 అండర్)	325-0-0

(ఫ్రీ మార్కెట్) ధరలు:—

ఉయ్యూరు, చేటీస్, నీలానగర్, సామల్‌కోట	90-0-9 90-8-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 14—

అమ్మకం వస్తు	రు.	అ.	పై.
పాట్లా బంగారం	—	90-	4-0
వెండి 100 తులం	—	167-	12-
సవరను	—	59-	12-0

న్యూయార్క్ వస్తు (మార్పు)

న్యూయార్క్, ఫిబ్రవరి 13—

వేట ఓపెనింగ్	—	32 62
వేట క్లోజింగ్	—	32 70

1953 ఫిబ్రవరి 15, ఆదివారం
నందన నామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ విదియ
విదియ తె: 2-25 గంటలవరకు
తదియ పా: 1-55 గంటలవరకు
వర్జ్యం: రా: 7-58 నుంచి 9-28 గం:కు

కర్నాటక శాసన సభ్యుని రాజీనామా

రాష్ట్రసాధన కృషికిగాను

హుబ్లి, ఫిబ్రవరి 13—14 రోజుల నిరశన వ్రతాన్ని నేటితో ముగింపు చేసిన శ్రీ వి. వి. పాటిల్ (యం. యల్. ఏ) నేడు తన బొంబాయి అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇకనుంచి ఒక నూతన త్వరంపాటు కర్నాటకే కీకరణకు కృషి చేయదలచిన కారణాన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగింది, ఆరోగ్యం కుదటబడిన తరువాత కర్నాటక ప్రాంతాలన్నింటా శ్రీ పాటిల్ పర్యటన చేయదలచారు కూడా.

హైదరాబాదు విచ్ఛిత్తి తప్పదని, మైసూరు వాస్తవ్యులు కర్నాటకీకరణకు సుముఖులని ఈయన అభిప్రాయం కాను రాజీనామా చేయడం ప్రధాని నెహ్రూపై వత్తిడికి కాక గాంధేయ మార్గంలో భాషా రాష్ట్రసాధనకు ఉద్దేశించినట్టు వివరించారు కూడా.

రూ. 17/8 మాత్రమే
ఒక సుందర 'కోడక్' కేమెరా!

చిత్రములను మీరే తీయుటలోని ఆనందమును తెలికగా తక్కువ ఖర్చుతో పొందుడు! సుందరమగు ఈ 'కోడక్' నమూనాతో మీరు చేయవలసిందల్లా మీటను నొక్కి గుండ్రనుత్రిప్పుటమే. మీ కోడక్ తీసిన పిదిమ మీకుగాను పెట్టి యిచ్చునుకూడా అయినప్పటికీ ఈ కేమెరాలతో వచ్చే చిత్రములు మీ స్నేహితులకు చూపించి మీరు ఎంతో గర్వింపదగినట్లుగా తింటాయి.

"బ్రౌనీ" 127 కేమెరా
5 అడుగులంత దగ్గరగా లేక ఎంతదూరమున ఉన్నా ఏమియు సరిచేయక చక్కనైన చిత్రములను స్పష్టంగా తీయుగందు (ప్రతి 'కోడక్' 127 ఫిలిం రోల్‌పై 1⅝"x2¼" సైజు ఎనిమిది ఫోటోలను మీరు తీయవచ్చును
వెల రూ 17/8

చౌకి 'బ్రౌనీ' స్పెషల్ కేమెరా
మీరు మీ అరచేతిలో